ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 02 నవంబరు, 2025 | పేజీలు :08

## ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర సలహాదారులు



**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ ప్రభుత్వ సలహాదారులుగా బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి నియామకం అయ్యారు. దీంతో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి  పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. రాష్ట్ర సలహాదారులు సుదర్శన్ రెడ్డికి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నాయకులు  తాహెర్ బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి, అరికెల నరసారెడ్డి, నగేష్ రెడ్డి, కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ దిగుబడి పతనం!



### ఆర్థిక సంక్షోభంలో నిర్మల్ రైతన్న...

**ప్రజాపక్షం/నిర్మల్ :** ఆరుగాలం శ్రమించి,ప్రకృతి వైపరిత్యాలను ఎదుర్కొని పంటలు పండించిన నిర్మల్ జిల్లా రైతాంగం ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం అంచున నిలిచింది. ఖరీఫ్(వానాకాలం) సీజన్‌లో కాలం ఏమాత్రం కలిసిరాకపోవడం, పంట దిగుబడులు గణనీయంగా పడిపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాలేదు. దీంతో, తదుపరి యాసంగి సాగుకు అవసరమైన పెట్టుబడి దొరకక రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

**ప్రకృతి విపత్తుల పంజా..**

నిర్మల్ జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో సుమారు 4.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అయ్యాయి. ఇందులో ప్రధానంగా పత్తి (1.44 లక్షల ఎకరాలు), వరి(1.10 లక్షల ఎకరాలు),మొక్కజొన్న (30వేల ఎకరాలు) ఉన్నాయి. జూన్ నెలలో ఆశగా విత్తనాలు నాటిన రైతులకు పంట ఎదుగుతున్న దశలో అధిక వర్షాలు, ఆపై వరదలు, తెగుళ్ల విజృంభణ తీవ్ర నష్టాన్ని కలిగించాయి.బాసర గోదావరి,ఇతర నదులు,చెరువుల కింద ఉన్న సుమారు 19 వేల ఎకరాల్లో పంటలు కొట్టుకుపోయి లేదా నీట మునిగి తీవ్రంగా దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమికంగా నివేదిక అందించారు.

**దిగుబడుల పతనం..నష్టమే మిగిలింది..**

అనుకూలించని కాలం,తెగుళ్ల తీవ్రత కారణంగదా అంచనా వేసిన దిగుబడులు భారీగా పడిపోయాయి,ఉదాహరణకు, ఎకరాకు రూ.15వేలకు పైగా పెట్టుబడి పెట్టిన పత్తి పంటకు కేవలం రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చే పరిస్థితి ఏర్పడింది.సాధారణంగా ఎకరాకు ఎనిమిది క్వింటాళ్లు వచ్చే సోయా దిగుబడి నాలుగు క్వింటాళ్లకు మించి వచ్చేలా లేదు.వరి,మొక్కజొన్న పంటలు కూడా దెబ్బతినడంతో పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రావడం కష్టంగా మారింది.

**ప్రభుత్వ సాయంపై 'ఊసత్తి' వైఖరి..**

ఒకవైపు దిగుబడులు లేక నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. వరదలు, వర్షాల వల్ల నష్టపోయిన రైతలుకు ఎకరానికి రూ.10,000 ఆర్థిక సాయం అందిస్తామని మంత్రులు హామీ ఇచ్చినా, అధికారులు పంట నష్టం వివరాలను సర్వే చేసి నివేదిక పంపినా, ఇప్పటివరకు ఒక్క రూపాయి పరిహారం కూడా రైతు ఖాతాలో జమ కాలేదు.

**యాసంగి సాగుకు బెంగ**

ఇదిలా ఉండగా, అక్టోబర్ మాసంలో యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో, రెండో పంట సాగుకు పెట్టుబడి లేక రైతులు అల్లాడుతున్నారు. వానాకాలం పంట పెట్టుబడి ఖర్చులకే సరిపోవడంతో, దుక్కులు దున్నడం,విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి చేతిలో డబ్బు లేదు. దీనికితోడు, ప్రభుత్వం యాసంగి రైతు భరోసా(రైతు పెట్టుబడి సాయం)నిధులను విడుదల చేయడంలో స్పష్టత ఇవ్వకపోవడంతో జిల్లా రైతాంగంలో ఆందోళన నెలకొంది. జిల్లాలోని 1,89,236 మంది రైతులకు సుమారు రూ.228.16 కోట్లు అందించవలసి ఉన్నప్పటికీ, నిధుల విడుదలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ లేకపోవడంతో, ప్రభుత్వ సాయం అందక రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించవలసి వస్తోంది. యాసంగి సాగుకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో, ప్రభుత్వం వెంటనే స్పందించి, వరద నష్టపరిహారంతో పాటు పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులను తక్షణం విడుదల చేసి, అన్నదాతలను ఆదుకోవాలని జిల్లా రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### టాస్క్ సెంటర్‌ను నిరుద్యోగ యువత

# సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్  కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్  కోయ శ్రీ హర్ష అన్నారు.పెద్దపల్లి రీజనల్ టాక్స్ సెంటర్ నందు నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువత శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్  లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీ నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన గుర్రాల సింధుజ, పెర్క సాయి సింధు, మినీష ఓడనాలా లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య,తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇంటి పిల్లర్ల గుంతలో పడి

# అంగన్‌వాడి చిన్నారి మృతి



**ఖానాపూర్/ప్రజాపక్షం:** నిర్మల్ జిల్లా, పెంబి మండలం, వేణునగర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఆత్రం రేణుక, రాముల దంపతుల ఐదేళ్ల కూతురు పుష్ప, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం తవ్విన పిల్లర్ల గుంతలో పడి మరణించింది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పుష్ప సాయంత్రం దాదాపు మూడున్నర గంటల ప్రాంతంలో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు నీటితో నిండిన పిల్లర్ల గుంతలో పడిపోయింది. ఆ సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో చిన్నారి మృతి చెందిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయం దాదాపు 3 గంటల 55 నిమిషాలకు తమ దృష్టికి వచ్చిందని గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్ తెలిపారు. హుటాహుటిన అంబులెన్సుకు ఫోన్ చేసి, చిన్నారిని ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం దక్కలేదు. తమ చిన్నారి విగత జీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.

ఈ సంఘటనకు అంగన్వాడి టీచర్ నిర్లక్ష్యమే కారణమని గ్రామస్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. చిన్నారి అంగన్వాడి కేంద్రంలో ఉండాల్సిన సమయంలో అంగన్వాడి టీచర్ సరిగా పట్టించుకోలేదని విమర్శలు, వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.

ఈ విషయంపై ఇన్చార్జి సీడీపీఓ శ్రీలత స్పందిస్తూ, చిన్నారి మృతి చెందిన విషయం తెలిసినా, ఎన్ని గంటలకు జరిగిందనేది ఇంకా స్పష్టంగా తెలియలేదన్నారు. అంగన్వాడి టీచర్ను అడగగా, నాలుగు గంటలకే ఇంటికి పంపించడం జరిగిందని, ఇది ఎలా జరిగిందో తెలియదు కానీ, నాలుగు గంటలకు పడిందని తటస్థంగా మాట్లాడిందని ఆమె తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని, దర్యాప్తు పూర్తయిన తర్వాత అంగన్వాడి టీచ్చ తప్పకుండా చర్యలు తీసుకుంటామని శ్రీలత వెల్లడించారు.



# ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి : ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో శనివారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 60 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని, వీటిలో విధులు నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులలో మెరిట్ ఆధారంగా పారదర్శకంగా టీచర్లను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు ఎంపిక చేసిన టీచర్లు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు వచ్చే పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే నమ్మకాన్ని టీచర్లు కల్పించాలని



తెలిపారు.ప్రతి ప్రీ ప్రైమరీ స్కూల్ లో చేరే విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు ఇతర పరికరాలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పిల్లలను ఆకర్షించేందుకు వీలుగా పేయింటింగ్స్ వేయడం జరుగుతుందని అన్నారు.ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, డిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పూర్తి ఏర్పాట్ల చేసేందుకు కార్యచరణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ అధికంగా జరుగుతుందని , చిన్నతనంలో పిల్లలకు చక్కగా ప్రేమ, ఆప్యాయతలతో బోధించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు సిలబస్ సంబంధించిన అంశాలతో పాటు మంచి విలువలు నేర్పాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఓపిక, ఉత్సాహం టీచర్లు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 1000 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా వాటిని విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఎపిఎజిఎం

**ప్రజాపక్షం/రామగిరి:** అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు అక్టోబర్ నెలలో నిర్దేశించిన1.63 లక్షల టన్నుల లక్ష్యానికి గాను0.14లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారుఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

## స్పెషల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఈనెల 15న నిర్వహించనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు,సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి అన్నారు. శనివారం కోర్టు లో న్యాయవాదులు పోలీస్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గంగా ఈ నెల 15 శనివారం రోజున స్పెషల్ లోక్అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కోర్టుల్లో ఎప్పటి నుంచో ఉన్న కేసులను రాజీ చేసుకుని కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ అదాలత్ పనిచేస్తుందని కక్షిదారులకు ఇదొక సువర్ణావకాశమని ఆమె తెలిపారు. సివిల్ కేసులు, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లెయిములు, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీపడదగిన క్రిమినల్ కేసులను లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవాలని జడ్జి జానికి సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దుమ్మెన శ్రీనివాస్ ,రౌతు రాజేష్, జాజాల రమేష్, కలమడుగు కీర్తి, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి, నుంచి పదవ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు దాతలు కంకణాల దామోదర్ స్వాతి ,పాల జలపతి పద్మ దంపతుల ఆర్థిక సాయంతో విద్యార్థులకు 27వేల రూపాయల విలువ చేసే క్రీడా దుస్తులు టీ షర్ట్స్ ,పాంట్స్ ,ఐడి కార్డ్స్ లను దామోదర్ సతీమణి స్వాతి ,జలపతి సతీమణి పద్మ చేతుల మీదుగా శనివారం ఈ దుస్తులను విద్యార్థులందరికీ ఉచితంగా అందించడం అభినందనీయమని పాఠశాల బృందం విద్యార్థులు కంకణాల దామోదర్ ,పాల జలపతి దాతృత్వ గుణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జె ఎల్లయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ గోల్డ్ మెడల్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన విద్యార్థినీ కూనారపు రవళి కితెలంగాణలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీకి అనుబంధం అయిన అన్ని ఇంజనీరింగ్ కళాశాలలో కలిపి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మరియు గోల్డ్ మెడలో సాధించిందని కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవీన్, నవత తెలిపారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్, స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన రవళిని కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్,డైరెక్టర్ ఎడవల్లి నవత, ప్రిన్సిపాల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్, విభాగాధిపతి చంద్రగిరి వంశీరాజ్ ,అకౌంట్స్ ఆఫీసర్ పడాల పవన్ కుమార్, ఇతర విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు కళాశాలలో కేక్ కట్ చేసి విద్యార్థిని అభినందించి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలకు ఇది నాలుగవ సారి గోల్డ్ మెడల్ సాధించడమని, కళాశాల స్థాపించిన నాటి నుండి కూడా తమ కళాశాల ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ కోర్సులను ప్రవేశ పెడుతూ ఉత్తర తెలంగాణలోనే మొదటిగా ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం బీటెక్,ఎంటెక్ ,ఎంబీఏ ,డిప్లమా కోర్సులను నడుపుతున్న ఏకైక కళాశాల తమదని తెలిపారు.ఎమర్జింగ్ కోర్సులు అయినటువంటి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ ,సైబర్ సెక్యూరిటీ ,ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ లాంటి కోర్సులు నడుస్తున్న ఏకైక కళాశాల తమదని,26 సంవత్సరాల క్రితం కళాశాల వ్యవస్థాపక చైర్మన ఎడవల్లి కృష్ణ గారిచే ఈ ప్రాంతంలో ఈ కళాశాల ను స్థాపించి ప్రస్తుతం కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్, డైరెక్టర్ నవతా పర్యవేక్షణలో కళాశాల నడుస్తూ ఎప్పటికప్పుడు కూడా ఎమర్జింగ్ కోర్సులను ప్రవేశ పెడుతూ ఈ ప్రాంత విద్యార్థులకి తమ ముంగిట్లో నాణ్యమైన విద్యని అందిస్తూ గోల్డ్ మెడల్ సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు.25 ఎకరాల సువిశాల ప్రాంతంలో కళాశాలను స్థాపించి ఉన్నత విద్యని అందిస్తున్న తమ కళాశాలలో ఉన్న ఎమర్జింగ్ కోర్సులని ఈ ప్రాంత విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. గత సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్లో ఎమర్జింగ్ కోర్సులే కాకుండా బైపిసి విద్యార్థుల కోసము బయోటెక్నాలజీ మరియు ఫార్మ్యుటికల్ ఇంజనీరింగ్ లాంటి కోర్సులను కూడా ప్రవేశపెట్టినాము అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.




## ప్రకృతి వైపరీత్యాలతో రాజకీయం తగదు

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రకృతి వైపరీత్యాలతో రాజకీయం తగదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ లు మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పైన తీవ్రంగా మండిపడ్డారు. శనివారం మంథని పట్టణం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవలే వ్యవసాయ మార్కెట్ లో పుట్ట మధు చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం ఎవరి తరం కాదు ముందస్తు చర్యలలో భాగంగా మార్కెట్ లో రైతులకు కావలసినటువంటి ధాన్యం తడవకుండా కవర్లు అందుబాటులో సిద్ధం చేశామని వార్డు గుర్తు చేశారు.గత ప్రభుత్వం రైతులు వరి వేస్తే ఉరి అని మీ అధినేత కేసిఆర్ బహిరంగంగానే తెలిపారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పు గింజ కోత లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు త్వరితగతిన డబ్బులను వారి అకౌంట్లో జమ చేయడం ద్వారా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు వారు తెలిపారు.ప్రతి విషయంలోనూ మంత్రి శ్రీధర్ బాబును ముందు పెట్టి మాట్లాడడం తగదని వారు హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు నియోజక వర్గానికి, రాష్ట్రానికి అభివృద్ధిలో ముందు ఉంచాలని కష్టపడుతున్నట్లు వారు గుర్తు చేశారు. అన్ని కులాలకు సంఘ భవనాలు, గాని కమ్యూనిటీ హాల్లో గాని కోట్ల రూపాయలు సాంక్షన్ చేయించడం జరిగిందని అన్నారు.రైతులకు అకాల వర్షాల దృష్ట్యా రెండు కొత్త బాయిలర్లను తీసుకోవడం జరిగింది వాటిని త్వరలోనే ట్రాన్స్ఫారం ఫీడ్ చేసి వాటిని వాడుకలోకి చేసుకుంటామని వారు తెలిపారు. వాటి ద్వారా రైతులు త్వరితగతన వడ్లను ఆరబెట్టుకొని ధాన్యాన్ని మార్కెట్ కొనుగోలు చేస్తుందని తెలిపారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాకు రెండు నుండి ఐదు కిలోల కోత విధించడం జరిగిందని,అదే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పండిం బోనస్ లు అందజేస్తున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో మిల్లర్లు రైతుల ధాన్యంనుండి రెండు కిలోల నుండి ఐదు కిలోల కోత విధించడం జరిగిందని,అదే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పండించిన దానికి బోనస్ లు అందజేస్తున్నామని వారు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబుపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసి బస్సు ఢీకొని యువతికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్ర లో ఆర్టీసి బస్సు ఎలక్ట్రిక్ స్కూటర్ ను డీ కొన్న ఘటనలో పెంచాల శృతి అనే యువతికి తీవ్ర గాయాలయిన ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల డిపో కు చెందిన నంబర్ ఏపీ15 జడ్ 0137 గల ఆర్టీసి బస్సు ,పెగడ పెల్లి నుండి జగిత్యాల వైపు వెళ్తుండగా, మల్యాల గ్రామంలోని సాయిబాబా గుడి వద్ద కు రాగానే తాటిపల్లి గ్రామానికీ చెందిన పెంచాల శ్రుతి అనే యువతి మల్యాల కు వెళ్లి టిఫిన్స్ తీసుకుని తిరిగి తాటిపెల్లి వస్తుండగా, ఆమెకు ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు స్కూటర్ ను బలంగా డీకొట్టింది. ఆమె తలకు తీవ్ర గాయలు కావడంతో వెంటనే ఆమెను 108 వాహనంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు పంపి నట్లు ఎస్సై తెలిపారు.ఆర్టీసి డ్రైవర్ అతి వేగంగా,అజాగ్రత్తగా బస్సును నడపడం వలన తన కూతురుకు ప్రమాదం జరిగినట్లు శృతి తండ్రి పంబాల సురేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## ఒత్తిడి నియంత్రణతోనే లక్ష్యం సాధ్యం...

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ఒత్తిడి నియంత్రణతోనే లక్ష్యం సాధ్యం అని బ్రహ్మకుమారి సమాజిక వక్త డాక్టర్ సచిన్ పరాగ్, డాక్టర్ ఉమా రాణి అన్నారు. శనివారం ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఒత్తిడి నియంత్రణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సభాధ్యక్షతగా ప్రిన్సిపల్ పద్మావతి అధ్యక్షత వహించారు. జీవితంలోని సంఘటనలను ఉదహరిస్తూ తక్కువ మార్కులు వచ్చాయని విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దని, ఒత్తిడి నుండి బయటి పడే మార్గాన్ని వెతుక్కోవాలని, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గజ్జెల గంగాధర్, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, భూమక్క, కవిత, నీరటి విష్ణు, శ్రీనివాస్, రవిచంద్ర బోధనేతర సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులకి, సిబ్బందికి అభినందనలు

**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడారు. దవాఖానలో గత నెల అక్టోబర్లో 105 కాన్పులు జరిగాయని, గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటివరకు 1200 కాన్పులు జరగగా, అందులో 349 సాధారణ కాన్పులు ఉన్నాయని వెల్లడించారు.గైనకాలజిస్ట్ డాక్టర్లు, మత్తు వైద్యులను, కాన్పుల వార్డు సిబ్బందిని, పిల్లల వైద్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. వైద్యులు లేని సమయంలో గైనిక్ వైద్యులను కేటాయించి సహకరించిన జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తున్న కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆసుపత్రి కి అవసరమైన దాదాపు కోటి ఎనభై లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలు అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య పిలుపు ఇచ్చారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి:**చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాలా అన్నారు. శనివారం రోజున జిల్లా న్యాయ సేవాదికార ఆధ్వర్యం లో స్థానిక I.T.I కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతు సోషల్ మీడియా లో అసభ్యకర సందేశాలు పంపడం వల్ల ఎలాంటి శిక్షలు ఉంటాయనీ , డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ వాహనం నడపదం వల్ల జరిగి నస్టాల గురించి , తెలియని వాళ్ళ ఇచ్చే పార్శిల్ కవర్లు తీసుకొని వెళ్లడం వలన తెరుక్కొని యువత బంగారు బవిష్యత్ ను పాడు చేసుకొవద్దని అన్నారు . జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ఎవైనా న్యాయ సలహాలు కావాలంటే 15100 కి కాల్ చే యాలని ప్రతి న్యాయస్థానంలో న్యాయసేవాదికార సంస్థ అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు దానిని సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్, శరత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విస్తృతోపన్యాసం

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:** పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం విస్తృతోపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సైన్స్ కళాశాల ఆదిలాబాద్ వృక్షశాస్త్ర అధ్యాపకులు డా. పి. శ్రీనివాస్ ప్రధాన అతిథిగా పాల్గొని మార్కాంటియా థాలస్ నిర్మాణం, ప్రత్యుత్పత్తి, జీవిత చక్రం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ ఇలాంటి విస్తృతోపన్యాసాలు విద్యార్థులకు కొత్త అనుభవాలను అందించడమే కాకుండా, నూతన అధ్యాపకుల బోధన వలన ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. వి. దేవేందర్ రెడ్డి, అధ్యాపకుడు నర్సింగరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటాయించిన క్వార్టర్లలో ఉద్యోగులు మాత్రమే ఉండాలి

**ప్రజాపక్షం/రెబ్బెన:**సింగరేణి ఉద్యోగులకు కేటాయించిన క్వార్టర్లలో ఉద్యోగి కుటుంబం మాత్రమే నివాసం ఉండాలని, అద్దెకు ఇవ్వకూడదని పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం గోలేటిలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉద్యోగులకు నివాస క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇటీవలే బెల్లంపల్లి ఏరియాకు బదిలీపై వచ్చిన, నూతనంగా విధుల్లో చేరిన ఉద్యోగులకు కౌన్సెలింగ్‌లో ఎంపిక చేసుకున్న నివాస క్వార్టర్లను కేటాయించారు. క్వార్టర్స్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ ఇంచార్జి రాజేంద్రప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## జంతు శాస్త్రంపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:**కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రక్తవర్గాలు, జంతువులలో రక్తప్రసరణ వ్యవస్థ తీరు తెన్నులపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పి. శ్రీలత ఈ అంశాలపై విద్యార్థులకు వివరంగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ ఇతర కళాశాలలకు చెందిన అధ్యాపకుల ద్వారా ఇలాంటి సమాచారాన్ని అందించడం వలన విద్యార్థులకు అదనపు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. లక్ష్మీ నరసింహం, కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి బి. వెంకటేశం, అధ్యాపకులు జనార్ధన్, మల్లికార్జున్, రాజేశ్వర్, శారద పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు స్వాధీనం

**ప్రజాపక్షం/కేరమేరి:**కేరమేరి మండలంలోని పద్మావతి గ్రామంలో నిషేధిత గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి, గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఎస్ఐ మధుకర్ తన సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. అంతాపూర్ గ్రామ నివాసి అత్రే విశ్వనాథ్ (55), ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొక్కల అంచనా విలువ సుమారు రూ.50,000 ఉంటుందని ఎస్ఐ మధుకర్ తెలిపారు. నిందితుడిపై సంబంధిత చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కఠిన చర్యలు.

# ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా కమిటీ



**ప్రజాపక్షం/మందమర్రి:** రోడ్డు ప్రమాదాల నివారణకు మందమర్రి పోలీసులు క్రియాశీలక అడుగులు వేస్తూ, యువత భాగస్వామ్యంతో రోడ్డు భద్రతా కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని మంచిర్యాల డిసిపి ఎగ్గని భాస్కర్ అన్నారు. శనివారం యాపల్, అంగడి బజార్, మేదరివాడ ప్రాంతాల్లో తరచూ జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిపి ఎగ్గని భాస్కర్ మాట్లాడుతూ గత నాలుగు నెలల్లో యాపల్ ప్రాంతంలోని జాతీయ రహదారిపై ప్రాణాంతక ప్రమాదాలు చోటు చేసుకోవడం బాధకరం అని అన్నారు. ప్రజల్లో నిరంతర చైతన్యం పెంపొందించడానికి, ప్రమాదాల నివారణలో యువత భాగస్వామ్యాన్ని పెంచడానికి యాపల్ ప్రాంతంలో రోడ్డు భద్రతా కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో నిరంతర అవగాహన కల్పించాలని ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు కృషి చేయాలని సూచించారు. ప్రమాదాలపై వితండవాదం సరికాదని, ప్రజల్లో బాధ్యతా భావం పెంచడం, రోడ్డు భద్రతను సామూహిక కర్తవ్యంగా మలచడమే ఈ సదస్సుల ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో జరిగిన సదస్సులో పోలీసులు రహదారి భద్రత ప్రాముఖ్యతను వీడియోలు, ఛాయా చిత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని, మైనర్ల వాహన నడపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. డ్రైవింగ్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. కమిటీ సభ్యులుగా అబ్బాస్, నరుసయ్య, వెంకటరెడ్డి, సాంబమూర్తి, రవి, రాజేశ్ చోట్టన్, రామ, సుజాత, సంతోష్, అంజయ్య, కనుకయ్య, శ్రీనివాసులను నియమించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్, ట్రాఫిక్ ఎస్ఐ రంజిత్, పట్టణ రాజశేఖర్, ఎన్‌హెచ్ఏ ప్రతినిధులు, మందమర్రి పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# ఓటరు రివిజన్ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి




**ప్రజాపక్షం/మంచిర్యాల:**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఇఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారీగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి నాలుగు కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి ఎ జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సి, కేటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఎ కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని ఆయన సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్ వైజర్ల ద్వారా కేటగిరి ఎ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించి కేటగిరి సి, డి లను కేటగిరి ఎ కు అనుసంధానం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘ పరిధిలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టామని సొసైటీ చైర్మెన్ నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన పరిశీలించి ధాన్యం రైసు మిల్లులకు తరలించేందుకు రవాణా వ్యవస్థ, రహదారులు సరిగా లేనందునా తూకం చేసిన ధాన్యం మిల్లులకు తరలించేనిజాంసాగర్ ప్రాజెక్టు నీరు నాగ మడుగు లో లేవల్ వంతెనై నుండి ప్రవహిస్తున్న నేపథ్యంలో కొనుగోలు నిలిచిపోయిందని, అందుకని రైతులు పండించిన ధాన్యాన్ని ట్రాక్టర్లు ఏర్పాటు చేసి తూకం చేసిన ధాన్యం స్థానిక మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో చర్చించి రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నాయకులు శ్రీనివాస్, రమేష్, రాములు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## కాలనీల్లో సర్పాల స్వైర విహారం



**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి ఏరియాలోని 132 కెవి సబ్‌స్టేషన్ పక్కన ఉన్న నాగార్జున కాలనీ, సబ్‌స్టేషన్ కాలనీల్లో ఇటీవల భారీ వర్షాల కారణంగా విషసర్పాలు క్వార్టర్లలోకి చొరబడి కాలనీవాసుల్లో భయాన్ని రేపుతున్నాయి. ప్రతిరోజు స్నేక్ సొసైటీ సహాయం తీసుకుంటూ భయభ్రాంతులకు గురవుతున్న సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు సమస్యను యాజమాన్యానికి, ఏఐటియుసి నాయకత్వానికి ఫోటోలు, వీడియోలతో తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ వెంటనే ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణకి సమాచారం అందించారు. జీఎం ఆదేశాల మేరకు ఏరియా వర్క్‌షాప్ డిప్యూటీ జీఎం ధూప్ సింగ్, సివిల్ ఇంజనీర్ రాము చర్యలు చేపట్టారు. ఎలక్ట్రికల్, సివిల్ సూపర్వైజర్ల సమన్వయంతో జెసిబి సాయంతో 8 పోల్స్ టవర్ సబ్‌స్టేషన్ పక్కనున్న పొదలు, పుట్టలను తొలగించారు. దీంతో కాలనీ పరిసరాలు పరిశుభ్రంగా మారి సర్పాల ఉనికి తగ్గింది. దీనిపై కాలనీ మహిళలు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు యాజమాన్యానికి, ఏఐటియుసి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, ఎగ్గేటి రాజేశ్వరరావు, సివిల్ సూపర్వైజర్ హరీష్, వర్క్‌షాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ నగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ స్థానిక 21వ వార్డు ఎస్ఆర్ఆర్ నగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభమైనట్లు వార్డు ఇన్చార్జ్ ధరణి మధుకర్ తెలిపారు. ఈ ప్రాంతంలోని నాలుగు లైన్లకు సంబంధించిన ప్రజలు గత 25 సంవత్సరాలుగా సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రస్తుతం ఆ సమస్యకు పరిష్కారం దొరికినందుకు ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారమే డిఎంఎఫ్‌టి నిధుల నుండి సుమారు రూ. 12 లక్షలతో సిసి రోడ్డు పనుల ప్రారంభానికి కృషి చేశారని, దీనికి స్థానికులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గోపతి తిరుపతి, కోయల్కర్ రాజేష్, కొమ్ము నగేష్, రమేష్, తిరుపతి, ప్రశాంత్, హరీష్, శంకర్, ప్రవీణ్, ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## దేశ సైనికులకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

**ప్రజాపక్షం/మంచిర్యాల:** ఆపరేషన్ సింధూర్, దేశ ప్రధానిని అవమానపరిచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ మంచిర్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజు, అశ్విన్ రెడ్డిలు మాట్లాడుతూ దేశ మహిళల కుంకుమను తుడిచిన పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్‌తో ప్రతీకారం తీర్చుకుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో దేశ గౌరవాన్ని, సైనికుల త్యాగాలను అవమానపరుస్తూ, కేవలం ఒక వర్గం ఓట్లకు కొమ్ముగాయడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణలో ప్రజా పాలన అని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతగాని ఈ ముఖ్యమంత్రికి దేశ ప్రధానిని విమర్శించే స్థాయి లేదని వారు స్పష్టం చేశారు. స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థి లోకం, రూ.2500 కోసం మహిళలు, మొంథ తుఫాను వల్ల నష్టపోయిన రైతులు నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారని వారు గుర్తు చేశారు. ఇవేమీ పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకు కోసం దేశ గౌరవాన్ని, దేశ ప్రధానిని, సైనికుల పోరాటాన్ని కించపరచడమే ముఖ్యమంత్రి ఎజెండాగా పెట్టుకున్నారని విమర్శించారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైనికులకు, దేశ ప్రధానికి క్షమాపణలు చెప్పాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రే లచ్చన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి బింగి సత్యనారాయణ, రాకేష్ రిన్వ, రెడ్డి మల్ల అశోక్, పచ్చ వెంకటేశ్వర్లు, కొండ వెంకటేష్, నస్పూర్ జోన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మల్యాల శ్రీనివాస్, కుమారస్వామి, మణికంఠ, రాజబాబు, కాసం శ్రీనివాస్, రవీందర్, రాజమౌళి సతీష్, సాయి కృష్ణ, వెంకటేష్, అందె శ్రీనివాస్, కావేటి మనిష్ పాల్గొన్నారు.

## అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించినఆర్.జి-3 ఇంచార్జ్ జి.ఎం

**ప్రజాపక్షం/రామగిరి :** అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణశనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు వారు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 5.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.72 లక్షల టన్నులు అనగా 65 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 11.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి (మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 21.64 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 188 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.93 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ అక్టోబర్ నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.51 లక్షల టన్నులు అనగా 47 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.20 లక్షల టన్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తతో మాట్లాడుతూ ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్షాలకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# ఐడిఓసిలో కలెక్టర్, సిపిలతో ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ భేటీ

బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ





**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శని వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య ఇతర అధి కారులతో భేటీ అయ్యారు. పోలీసు, రెవెన్యూ అధికా రులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమశాఖల అధికారు లు, కులసంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, వివిధ శాఖల ద్వా రా షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమ స్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఐడీఓసీకి చేరుకున్న కమీషన్ చైర్మన్ బక్కి వెంకట య్యను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అం తకుముందు ఆయన బాధిత సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమోద్‌కు మార్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిం చారు. విది నిర్వహణ సందర్భంగా కానిస్టేబుల్ హత్యకు గురి కావటం ఎంతో బాధ కలిగించిందని బాధిత కుటుంబానికి కమీషన్ అండగా నిలుస్తుందని పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. చైర్మన్ వెంట ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ, అభి వృద్ధి శాఖల అధికారులుకుల సంఘాల నాయకులు ఉన్నారు.



## సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయం, ఉప్లూర్, ఏర్గట్లలో శని వారం సామూహిక హనుమాన్ చాలీసా పారా యణ చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఆల యాల్లో హనుమాన్ చాలీసా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రమణయ్య, రాజశేఖర్, రామ స్వామి, రమేష్, నరేందర్, ప్రవీన్, శ్రీనవాస్, భక్తులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు పదివేల వితరణ



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని అమీర్‌న గర్ పాఠశాలకు గ్రామానికి చెందిన తోట మహేష్ తన కుమారుడు అద్వైత్ పుట్టిన రోజు సందర్భంగా పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తోట మహేష్ బషీరాబాద్ స్కూల్‌లో ఎస్‌జిటి టీచర్‌గా పని చేస్తున్నారు. పదివేల రూపాయలు విరాళం ఇచ్చినందుకు వారికి పాఠశాల తరపున ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.

## జోనల్‌స్థాయి క్రీడాకారుల ఎంపిక



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం జోనల్‌స్థాయి అండర్ 14, 17 బాలబాలికల వాలీబాల్, కబడ్డీ జట్లను ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో జోనల్ క న్వీనర్ సాయన్న, సెక్రటరీ నాగభూషణం, మోర్తా డ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి మండలాలకు చెందిన వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ఆనంద్, శ్యామ్, నగేష్, మాధురి, గోపాల్, జ్యోతి, రమేష్ గౌడ్, బాలు, సంజీవ్, విఠల్, సుమన్ పాల్గొన్నారు.

## ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** మనిషి సంఘజీవి అని, సగటు మనిషి సమస్యల విష వలయంలో చిక్కు కోరాదని, ప్రస్తుత తరుణంలో సమస్యలను రాజీమా ర్గంతో పరిష్కరించుకోవడం ఉత్తమమని ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నట్టు నిజామా బాద్ ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి అన్నారు. శని వారం కోర్టు సముదాయంలోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో నిజామాబాద్ పోలీసు కమిషనర్‌తో కలిసి నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్‌ను కోర్టు ప్రాంగ ణంలో నిర్వహిస్తున్నట్టు విలేకరుల సమావేశంలో తెలి పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల విస్తృత ప్రయోజనాలకు పెద్దపీట వేస్తు నవంబర్ 15న నిజా మాబాద్ కమిషనరేట్ పరిధిలో రాజీపడదగిన 1328 క్రిమినల్ కేసులను గుర్తించామని, వాటిని ఆర్మూర్, బోధన్ కోర్టు ప్రాంగణాలతో పాటు నిజామాబాద్ జి ల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అ దాలత్ లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లా డుతూ స్పెషల్ లోక్ అదాలత్‌కు పోలీసుశాఖ సంపూర్ణ మద్దతు నిస్తు, విజయవంతానికికృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా న్యాయ సేవ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా న్యాయవాదులను, న్యాయమూ ర్తులను, పోలీసు అధికారులను సమన్వయం చేసు కుంటు న్యాయ వివాదాలను న్యాయార్థుల అభీష్టం మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## మొంథా తుఫాన్ బాధితులకు తక్షణ న్యాయం

రైతు సంఘాల నాయకుల డిమాండ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** 20శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎకరానికి 50వేల నష్ట పరి హారం ఇవ్వాలని మొంథా తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఏఐయూకే ఎస్ రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న, గుమ్మల గంగా ధర్, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం పార్వతి రాజేశ్వర్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్‌లైన్ రెంజల్ మండల కార్యదర్శి షేక్ నసీర్ తదితరులు రెంజల్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని 20శాతం తేమ ఉన్నప్పటికీ వెంటనే కొనుగోలు చేయా లని నాయకులు డిమాండ్ చేశారు. 33శాతం కంటే ఎక్కువ నష్టపోయిన అన్ని పంటలకు ఎకరానికి రూ. 50వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి ప్రకటించిన రూ. 10వేలు సరిపోదని వారు అభిప్రాయపడ్డారు. రెంజల్ మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సెప్టెంబర్ మొదటి వారంలో వరి, సోయా పంటలు నీటమునిగి తీవ్రంగా నష్టపోయాయని, వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని నాయకులు తెలిపారు. భారీ వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో కందకుర్తి, నీలా, పేపర్ మిల్, బోర్గం, తాడ్ బిలోలి గ్రామాల్లో వరి సోయా, పత్తి పంటలు వందలాది ఎకరాల్లో పూర్తిగా నీటమునిగి నాశనమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలు కష్టపడ్డ రైత్తాంగం ఇప్పుడు కుడి తిలో పడ్డ ఎలుకలా మారిందని, తక్షణమే ప్రభుత్వ ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఒడ్డెన్న, సిద్దా పోశెట్టి, ఎల్.గంగాధర్, జబ్బర్, తరుణ్, నాగొల్ల లక్ష్మణ్‌తో పాటు పలువురు నాయ కులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల మనసు గెలిచిన ఆదర్శ ఉద్యోగి షేక్ షబ్బీర్



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెం ట్‌గా 32 ఏళ్ల పాటు అంకిత భావంతో సేవలందించిన షేక్ షబ్బీర్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం అక్టోబర్ 31న పట్టణ శివారులోని ప్లాజా గార్డెన్‌లో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ తహసీల్దార్ నడిమెట్ల సత్యనారాయణ సభాధ్యత వహించగా సబ్‌క లెక్టర్ అభిగ్యాన్ మాల్వియా ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సిఐ సత్యనారాయణ విశిష్ట అతిథులుగా ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ వినోద్, డిప్యూటీ తహసీల్దార్ సుజాత, రిటైర్డ్ తహసీ ల్దార్ గోపు మోహన్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. నందిపేట్, మాక్లూర్, నవీపేట్, మోర్తా డ్, ఆర్మూర్ మండలాల్లో విధులు నిర్వహిస్తూ ప్రజాసేవలో ప్రతిభ చూపిన షేక్ షబ్బీర్‌ను ఘనంగా సత్క రించిన సందర్భంగా ఇతని సేవలను ప్రసంగకులు హృదయపూర్వకంగా కొనియాడారు. సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలతో సర్టిఫికెట్ల ఆధారంగా పని చయడం చాలా సవాలుతో కూడినది కానీ షబ్బీర్ 32 సంవత్సరాల పాటు ఎలాంటి రిమార్కులు లేకుండా ప్రజల మనసు గెలుచుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు జిందం నరహరి, సదా నందం సమన్వయకర్తలుగా వ్యవహరించారు. వన్నె ల్(కె)తో పాటు పరిసర గ్రామాల ప్రజలు లబ్ధిదారులు మైనార్టీ సోదరులు మున్సిపల్ కౌన్సిలర్లు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది బంధుమిత్రులు శ్రేయోభిలా షులు శుభాకాంక్షలు తెలిపారు.

## పాడి రైతులు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రోహిత్ రెడ్డి



**ప్రజాపక్షం/మోర్తాడ్:** పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో మోర్తాడ్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో శనివారం రోజు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా 113పశువులకు ఉచిత గాలి కుంటు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి, పాడి రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న గాలికుంటు వ్యాధి ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది తసీమ్, ఎల్ఎస్ఏ ప్రభాకర్, ప్రభాస్, గ్రామస్తులు సాగర్, గంజల నవీన్, పోతు గంటి సంతోష్, బబ్బురు ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని నిర్మూలిద్దాం గంజాయి లేని రాష్ట్రాన్ని నిర్మిద్దాం



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పెర్కిట్ చౌరస్తాలో గంజాయిపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలల నుండి విశ్వవి ద్యాలయాలు వరకు పల్లెల నుండి పట్టణాల వరకు గల్లీలన్ని గంజాయి మత్తుతో గుప్పుమంటున్నాయి. చేతికొచ్చిన పిల్లలంతా మత్తులో మునిగి తేలుతున్నారు. ఎదిగిన బిడ్డలు మత్తులో ఎదురు తిరుగుతున్నారు. తల్లిదండ్రుల ఆశలను ఆడిఆశల చేస్తున్నారు. తల్లి చెల్లి పిల్లలపై వావి వరుసలు లేకుండా దాడులు చేస్తున్నారు. కొందరు బడాబాబులు, యువతను గంజాయికి బానిసలను చేసి దోపిడీకి దుర్మార్గాలకు వాడుకుంటున్నారు. గంజాయి లేని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రజానాట్య మండలి బృందం మీ ముందుకు వచ్చిందన్నారు. మాదకద్రవ్యాలు కుటుంబాలను చిన్నభిన్నం చేస్తాయి. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ అన్నారు. అనంతరం సత్యశోధక సమాజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ దేశం యువతరంపై ఆధారపడి ఉంద న్నారు. కార్యక్రమంలో రాకేష్, నరేష్, సభ్యులు రాంచందర్, రాంప్రసాద్, సాయి, చరణ్ పాల్గొన్నారు.

## పాఠశాల అదనపు తరగతి గదిని ప్రారంభించిన ఎంపీడీఓ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలం లోని ముచ్కూర్ గ్రామంలోని ప్రాథ మిక పాఠశాలను గతంలో క్షేత్రస్థా యిలో సందర్శించగా అసంపూ ర్తిగా ఉన్న అదనపు తరగతి గదని పూర్తి చేయుటకు పాఠశాల హెచ్ ఎం, ఉపాధ్యాయులు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించగా అట్టి తరగతి గది పూర్తి అగుటకు కావ ల్సిన రూ.1.25 లక్షల మండల పరిషత్ నిధులు మంజూరు చేసి అట్టి తరగతి గది నిర్మాణం ఈరోజు పూర్తయిన సందర్భంగాఅద నపు తరగతి గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దేవేందర్, ఎంఈఓ స్వామి, విక్రమ్, హెచ్‌ఎంలు శ్రీదేవి, హారిక, సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి : సుదర్శన్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన న్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరిలుగా విభజించటం జరిగిందని తెలిపారు. మొదట కేగిరి ఎ జాబితాను బిఎల్‌ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవటం జరుగుతుందని ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కేటగిరి సి, డిలలోని ఓటర్లను ఎకు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపర్చాలని తెలిపారు. కాగా అంతకుముందు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఈఆర్ఓలు, ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ సన్నాహక ప్రక్రియ పురోగతిపై సమీక్ష జరిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా సరైన పద్ధతిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. 2002 ఓటరు జాబితా, ప్రస్తుత 2025 ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఆది




వారం సాయంత్రంలోగా మ్యాపింగ్ పూర్తి చేయాలని గడువు విధించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వారిగా ఈ ప్రక్రియను బిఎల్‌ఓలు సజావుగా చేసేలా బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు ఏఈఆర్‌ఓలు స్వీయ పర్యవేక్షణ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఆర్డీఓ రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## కార్తిక ఏకాదశి ప్రత్యేక పూజలు..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం బాగాపూర్ శివారులో గల రాజ్యలక్ష్మి సైతా లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా లక్ష్మీనారాయణ స్వామి మూలవిరాట్ కి పంచామృతాలతో అభిషేక పూజ గావించడం జరిగింది అలాగే సహస్త్ర తులసీదళాలతో స్వామివారిని పూజించడం జరిగింది, నిండు పలాలను నివేదన

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పీచర మాజీ ఎంపిటిసి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** లక్ష్మ ణచాంద మండలం పీచర గ్రామ మాజీ ఎంపీటీసీ బుర్రి భూమన్న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కూచాడి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు చూసి అకర్షితులై పార్టీలో చేరుతున్నానని బుర్రి భూమన్న తెలిపారు. భూమన్నతో పాటు మరో 50 మంది యువకులు, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి,ప్రతి పేద కుటుంబం వరకు పార్తీట పథకాలను చేరవేయాలన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు



న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వడ్నాల రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొంద్రు నరేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి,మాజీ డైరెక్టర్ గుర్రాల లింగారెడ్డి, ఆత్మ డైరెక్టర్ కిరణ్ ఠాగూర్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/బైంసా :** భారత దేశ గౌరవాన్ని అవమానపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ బైంసా పట్టణ అధ్యక్షుడు రావుల రాము మండి పడ్డారు. పాకిస్తాన్ భారత్‌పై దాడి చేసినా భారత్ ప్రతిస్పందించలేదు అనే వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి లేకపోతే రానున్న రోజులలో మీకు మీ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని ఖబర్దార్ భారత దేశ గౌరవాన్ని దెబ్బతీసే దుష్ప్రయత్నమే కాకుండా, మన సైనికుల త్యాగాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయని,తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ ఉప అధ్యక్షుడు గాలి రాజన్న బిజెపి సీనియర్ నాయకులు వడ్నప్ శ్రీనివాస్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ముల్లా వార్ అనిల్ జాదవ్ మన్మోహన్ పటేల్ కాసరోల్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఐదుగురు ట్రైనీ కలెక్టర్ల బృందం పర్యటన..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామనికి భారతదేశ ట్రైని కలెక్టర్ల ఐదుగురు సభ్యుల బృందం నాలుగు రోజులపాటు గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలు ప్రజల మౌలిక సదుపాయాలు నిరక్షరాస్యత అభివృద్ధి తదితర అంశాలపై గ్రామాల్లో బస చేసి ప్రజల జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉన్నాయని తెలుసుకోవడానికి శనివారం నుండి నాలుగు రోజుల పాటు నిరంతరం గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తారని ఆందులో భాగంగా పంచాయతీరాజ్, డ్వాక్రా, అంగన్వాడీ, పాఠశాల, మొదలగు అంశాలపై సుదీర్ఘంగా తెలుసుకుంటారని తెలిపారు. వారికి మండల ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో మండల ఆరోగ్య, వ్యవసాయ, రెవెన్యూ, మహిళా, పంచాయతీరాజ్, ఆయా శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీకి ఎంఆర్‌పిఎస్ నాయకుల పయనం

**ప్రజాపక్షం / రెబ్బెన :** పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తలపెట్టిన దళిత ఆత్మగౌరవ నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు రెబ్బెన ఎంఆర్‌పిఎస్ నాయకులు శనివారం హైదరాబాదుకు బయలుదేరారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఇంద్ర పార్కు నుండి మొదలయ్యే ఈ ఆత్మగౌరవ దళిత నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు వీరు రెబ్బెన మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నుండి బయలుదేరినట్లు తెలిపారు. ర్యాలీకి బయలుదేరినవారిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గోగర్ల రాజేష్, చిలుముల నర్సింహులు, తైదల కృష్ణ, రోడ్డ శంకర్, గోగార్ల శ్రీనివాస్, అవిడపు గోపి, తిరుపతి తదితరులు ఉన్నారు.



## జూనియర్ కళాశాలకు ప్రింటర్ అందజేత

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** జూనియర్ కళాశాలకు పేపర్ కాఫీ ప్రింటర్ అందజేసిన లెక్చరర్. ఖానాపూర్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నటువంటి హిందీ లెక్చరర్ మమ్మద్ హమీద్ 14000 విలువ గల పేపర్ కాపీ ప్రింటర్‌ని కళాశాలకు బహుకరించారు అని కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ తెలిపారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు కాపీ ప్రింట్ కోసం బయటకు వెళ్లి షాపులో జిరాక్స్ కాపీలకు డబ్బులు వెచ్చించకుండా ఉండేందుకు, చదువు కావాల్సిన ఏదైన జిరాక్స్ కాపీలు అవసరం ఉంటే కళాశాలలోనే విద్యార్థులకు జిరాక్స్ ప్రింట్ తీసి ఇవ్వొచ్చు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణికులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు: ఎస్ఐ

**ప్రజాపక్షం / దండేపల్లి :** ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దండేపల్లి ఎస్ఐ తహసీనోద్దీన్ అన్నారు. రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం దండేపల్లి మండలం మేదరిపేట కాకతీయ డిగ్రీ కళాశాలలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాన్ని బయటకు తీసే ముందు సరైన ధ్రువ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, వాహనాలను వేగంగా నడపకూడదని సూచించారు. ఆటో డ్రైవర్లు వాహనం నడుపుతున్నప్పుడు మద్యం సేవించకూడదని, ఓవర్ లోడ్‌తో వెళ్లవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం..

ప్రజాపక్షం/ఖానాపూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపూర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలో టాటా ప్లే కౌశల్ యోజన కంపెనీ తరపున ఆ సంస్థ మేనేజర్ సుమలత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ టాటా కంపెనీ వారిచే 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగ యువకులకు 14 రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా 7 రోజులు ఆఫ్ లైన్,7 రోజులు ఆన్ లైన్ శిక్షణ ఇచ్చి ఎంపికైన వారికి టాటా సంస్థ లోఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి క్యాతం సంతోష్ రెడ్డి,స్టూడెంట్ కౌన్సిలర్ సత్యనారాయణ,అధ్యాపకులు సిరిగ రవిందర్,శ్రీనివాస్ రావు,సుభాష్,అధ్యాపకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కడెం :** కడెం మండలం లక్ష్మీసాగర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు.ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబోత్సవంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పున: ప్రతిష్ట ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పున: ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున జరుగుతున్న ఏర్పాట్లను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ సామాజిక కార్యకర్తలతో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ ఈ నెల 3వ నుండి 7వ తేదీ వరకు వేద పండితుల ఆధ్వర్యంలో జరగనున్న శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ పున: ప్రతిష్ట మహోత్సవంలో మండలంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,అబ్దుల్ హాది, మండల కాంగ్రెస్ అధక్షుడు బుల్లోజి నరసయ్య, మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి,దశరథ్,రాజేశ్వర్, అయిర నారాయణరెడ్డి,కురవ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దిలావర్‌పూర్ ఎంఇఓగా బాధ్యతలు స్వీకరించిన సదానందం



**ప్రజాపక్షం/దిలావార్‌పూర్ :** మండల నూతన విద్యాధికారిగాద మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన( ప్రధానోపాధ్యాయలు పర్స సదానందం శనివారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో మండల విద్యాధికారిగా పని చేసిన కె.శంకర్ పదవీ విరమణ చేయగా మండల విద్యాధికారిగా సదానందం ను బాధ్యతలు స్వీకరించాల్సిందిగా జిల్లా విద్యాధికారి డి.భోజన్న ఉత్తర్వులు జారీ చేశారు.కాగా జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వుల మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.మండల విద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన సదానందమును మండలంలోని పలువురు అధికారులు,అభినందనలు చెప్పారు,

## థలసేమియా బాధితుడికి ఉచిత రక్తమార్పిడి, చికిత్స

**ప్రజాపక్షం/కడెం :** కడం మండలానికి చెందిన 18 నెలల చిన్నారి విశాల్,థలసేమియా వ్యాధితో బాధపడుతూ,ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు.అత్యవసరంగా రక్తం అవసరమైన ఈ సందర్భంలో, బాబు తల్లి మంచిర్యాల లేదా నిజామాబాద్‌కు వెళ్లలేని నిస్సహాయతను వ్యక్తం చేస్తూ, నో మ్యాన్ ట్రస్ట్ ఫర్ థలసేమియా సికిల్ సెల్,హెమోఫీలియా చైర్మన్ ఎండి మన్సూర్ కి ఫోన్ చేశారు. విశాల్ తల్లి విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎండి మన్సూర్, ఐఎంఏ ప్రెసిడెంట్, చిన్నపిల్లల వైద్యులు అయిన డాక్టర్ మురళీధర్‌ని సంప్రదించారు. డాక్టర్ మురళీధర్ సహకారంతో విశాల్ బాబుకు ఆసుపత్రిలో ఉచితంగా అడ్మిషన్ కల్పించబడింది. ఈ చర్య ద్వారా,ఆపదలో ఉన్న పేదలకు నో మ్యాన్ ట్రస్ట్ మరియు స్థానిక వైద్యులు అందిస్తున్న గొప్ప సేవ మరోసారి వెలుగులోకి వచ్చింది.

# దీపం కింద చీకటి.. బతుకులు మారేదెన్నడూ?



ప్రజాపక్షం/రామగుండం : విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుతో గత 40 ఏళ్లుగా దీపం కింద చీకటిలా మారిన తమ బతుకులను, గ్రామాన్ని బాగు చేయాలని ఎన్నో మార్లు ఆ గ్రామ భూనిర్వాసితులు కోరిన ఎన్‌టిపిసి అధికారులు పట్టించుకోలేదు. సమస్యల పరిష్కారం కోసం చేసిన విజ్ఞప్తులు, వినతులు, వేడుకోళ్లు బుట్టదాఖలు అయ్యాయి. ప్రధానంగా గ్రామ సమీపాన ఉన్న ఎన్‌టిపిసి రిజర్వాయర్ వద్ద దహన సంస్కారాలను, పశువుల మేతను అడ్డుకోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చేసేది ఏమిలేక చివరికి రెండు రోజుల క్రితం ఆ గ్రామ ప్రజలందరూ ఎన్‌టిపిసి బూడిద సరఫరా పైపులైను మరమ్మత్తు పనులను అడ్డుకున్నారు. దీంతో హుటాహుటిన అభివృద్ధి పనులు చేపడ్తామంటూ అధికారులు దిగొచ్చిన సంఘటన రామగుండం మండలం మల్యాలపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. గ్రామ ప్రధాన సమస్యలు పరిష్కరించాలని గత కొంతకాలంగా గ్రామస్తులు ఎన్‌టిపిసి అధికారులను కోరుతున్నారు. పక్కా స్మశాన వాటిక నిర్మాణం, ప్రధాన ప్లాంటులు, సోలార్ ప్లాంటులో గ్రామస్థులకు, యువతకు, మహిళలకు ఉపాధి కల్పన, శిక్షణ తరగతులు, ప్రతి వారం వైద్య శిబిరాలు, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, భూగర్భ కాలువలు, పక్కా రోడ్లు, కమ్యూనిటీహాల్, బస్‌షెల్టర్, దోబీఘాట్ నిర్మాణాలు, బూడిద కాలుష్య నివారణకై చెట్ల పెంపకం, ఎల్లమ్మ గుడి అభివృద్ధి పనులు, రెండు చెరువుల పూడికతీత, మత్స్యకారులకు పనిముట్లు అందజేత, ప్రధాన రహదారుల విస్తరణ, వీధి దీపాల ఏర్పాటు వంటి ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. అయితే వారి నుంచి ఏలాంటి స్పందన లేకపోవడంతో గ్రామ శివారులో ఉన్న ఎన్‌టిపిసి బూడిద సరఫరా పైపులైను మరమ్మత్తులను అడ్డుకున్నారు. గ్రామ సమస్యలు పరిష్కరించేంత వరకు పనులు జరగనివ్వమంటూ అక్కడే బైఠాయించారు. దీంతో చేసేది ఏమిలేక ఎన్‌టిపిసి అధికారులు ప్రవీణ్‌చౌదరి, సూర్యనారాయణ, భూక్య సక్రులు గ్రామానికి వచ్చి ప్రజలతో చర్చించారు. మొదట విడతగా రిజర్వాయర్‌లోని స్మశాన వాటిక నిర్మాణం కోసం నేల చదును పనులు చేపట్టారు. అదేవిధంగా పశువుల తాగునీటి వసతికై అక్కడ ఉన్న బావి స్థలాన్ని చదును చేశారు. గ్రామానికి ఓవైపు ఎన్‌టిపిసి, మరోవైపు జెన్‌కో థర్మల్ కేంద్రాలు, బిపిఎల్ పవర్ ప్రాజెక్టు, రైల్వే లైను, విద్యుత్తు హైటెన్షన్ టవర్లు, ఉప కేంద్రాలు, ఎన్‌టిపిసి బూడిద సరఫరా పైప్‌లైన్లు,, సోలార్ ప్లాంటు, రిజర్వాయర్, రాజీవ్ రహదారి నిర్మాణాలకు పూర్తిస్థాయిలో గ్రామ భూములను తీసుకున్నారన్నారు. కేవలం గృహాలను మాత్రమే మిగిల్చారన్నారు. ఏలాంటి ఉపాధి అవకాశాలు, కనీస సౌకర్యాలు లేకుండా గ్రామంలో ఏలా జీవనం సాగించాలని, దీనికితోడు ఎన్‌టిపిసి బూడిద కాలుష్యం నిత్యం తమ ప్రాణాలను హరించి వేస్తున్నట్లు నిర్వాసిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. అధ్వానం!



ప్రజాపక్షం/ముత్తారం : విద్య బుద్ధులు చెప్పే ప్రభుత్వ పాఠశాలలోనే ఇలా పరిసరాలు అస్తవ్యస్తంగా.. అధ్వానంగా ఉంటే ఇక గ్రామాల్లోని ప్రజల పరిస్థితి ఏంటి అని మండల ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. ఇదేదో మారుమూల ప్రాంతంలో కాదండి..! పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోనే ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉంది. తాగడానికి నీరు లేదు, మరుగుదొడ్లు పనికిరావు, మురుగు నీటి వాసనలో తరగతులు, ప్లే గ్రౌండ్ శిథిలాల మయం.. ఇలా తగిన సౌకర్యాలు లేకుండా తీవ్ర ఇబ్బందుల్లో ఆ విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించినా, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పాఠశాల పరిస్థితి పూర్తిగా దయనీయంగా మారింది. పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రమైంది. ఏర్పాటు చేసిన శుద్ధి జల యంత్రం (ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్) నెలలుగా పనికిరాకుండా నిలిచిపోయింది. విద్యార్థులు ప్రతిరోజూ బయట నుంచి నీరు తెచ్చుకొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది.మరుగుదొడ్లు పూర్తిగా అస్తవ్యస్తంగా మారి, నీటి సదుపాయం లేకపోవడంతో ఉపయోగించరాని స్థితిలో ఉన్నాయి. దుర్వాసనతో తరగతి గదుల వరకు దుష్ప్రభావం వ్యాపిస్తోంది. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కూడా అసౌకర్యానికి గురవుతున్నారు. ఊరి మురుగు నీరు పాఠశాల ఆవరణలోకి ప్రవహిస్తూ, తరగతి గదుల వరకూ చేరుతోంది. ఆ నీటి వాసనతో పాటు, దానిలో పుట్టే ఈగలు, దోమలు, కీటకాలు తరగతుల్లోకి రావడంతో చిన్నపిల్లలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాల ప్లే గ్రౌండ్ పూర్తిగా శిథిలాల మయమైంది. పాత భవనం కూల్చిన మిగులు రాళ్లు, కర్రలు, తునకలు నిండిపోవడంతో పిల్లలు ఆడలేని పరిస్థితి నెలకొంది. కొంతమంది విద్యార్థులు జారి గాయపడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ప్రభుత్వం నిధులు కేటాయించినా, అధికారులు పర్యవేక్షించకపోవడంతో సమస్యలు అలాగే ఉన్నాయి. చిన్నారుల భద్రత, ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారింది అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు విద్యా శాఖ అధికారులు తక్షణం స్పందించి తాగునీరు, మరుగుదొడ్లు, మురుగు నీటి పారుదల, పరిశుభ్రత, ఆట స్థలం సదుపాయాల పునరుద్ధరణ, పాఠశాల బోర్డు ఏర్పాటు వంటి చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నారు.

## పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

ప్రజాపక్షం/గొల్లపల్లి : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్య ,పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. నరేష్ రైతులకు సూచించారు.జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ ఉచిత పశు వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు.గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గత 15 రోజులుగా మండలంలో జరుగుతున్నటువంటి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా గ్రామంలో 300 లకి పైగా పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవీందర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవీందర్, సిబ్బంది వి ఎల్ ఓ రవీందర్,ఎల్ ఎస్ ఏ రాజశ్రీ,, రవి, శ్రీకాంత్, నిశాంత్, రమేష్, నర్సయ్య పాడి రైతులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఎంఆర్‌పిఎస్ ధర్మారం మండల నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ ఘటనలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కు సంబంధించిన న్యాయవాది రాకేష్ శర్మను అరెస్ట్ చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. కేవలం కుల దురహంకారంతో ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్ కారణమని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష



ప్రజాపక్షం/వేములవాడ టౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టారు. 14 మందికి జైలు శిక్షలు, జరిమానాలు, మరియు 57 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

**జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు.**

1. 10 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు జరిమానా.
2. ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, 2500 రూపాయల జరిమాన.
3. ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల జరిమన..
4. 49 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయల జరిమానా.
5. 08 మందికి ఒక్కొక్కరికి 2500 రూపాయల జరిమాన.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ ఇన్స్పెక్టర్ బి.వీరప్రసాద్ హెచ్చరించారు.

## అంతర్గాం నూతన ఎంపిడిఓగా సుమలత

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం నూతన మండల పరిషత్ అధికారిగా వేముల సుమలత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం ఎంపీవో వేణుమాధవ్, పర్యవేక్షణాధికారి కరుణాకర్, పలువురు అధికారులు, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది శాలువాతో ఆమెను సన్మానించి స్వాగతించారు. అదేవిధంగా మండల మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్‌పాషా, కాంగ్రెస్ మండల నాయకుడు గౌస్‌బాబాలతోపాటు పలువురు నూతన ఎమ్పీడీవోను కలిసి సన్మానించారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆర్అండ్‌టి) చందన్‌కుమార్ సమంత

## ఎన్‌టిపిసిలో భద్రత, నాణ్యతకు తొలి ప్రాధాన్యత

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండంలోని ఎన్‌టిపిసి విద్యుత్తు ప్రాజెక్టుల్లో సేవలు, కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి అమలు విషయంలో భద్రత, నాణ్యతకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆర్అండ్‌టి) చందన్ కుమార్ సమంత తెలిపారు. శనివారం ఎన్‌టిపిసి రామగుండంలో ఎస్‌సి, ఎస్‌టి, మహిళా ఎంఎస్‌ఎంఈల కోసం ప్రత్యేక విక్రేతల అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎంఎస్‌ఎంఈల భవిష్యత్తు వృద్ధికి దోహదపడే స్థిరమైన వ్యాపార అవకాశాలు, ఎన్‌టిపిసిలో కాంట్రాక్టులు, ప్రొక్యూర్‌మెంటుల కీలక ప్రక్రియ గురించి వెండర్ మీట్‌లో అధికారులు వివరించారు. విక్రేతలు, మహిళా పారిశ్రామికవేత్తల సందేహాలు, ఆందోళనలను నివృత్తి చేశారు. ప్రస్తుత ఎన్‌టిపిసి పాలసీ మార్గదర్శకాలు, వెండర్ ఎన్‌లిస్ట్‌మెంట్ పోర్టల్ విధులు, ప్రక్రియలు, ఎన్‌ఎస్‌ఐసి రిజిస్ట్రేషన్లు, వివిధ పథకాల గురించి వర్చువల్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసి అధికారులు పి.శివకుమార్, అమన్ పాండే, అబ్దుల్ హసీబ్ అన్సారీ, ఎస్.సాహిల్‌శర్మ, రాకేష్ ఆనంద్, నాగప్రదీప్, ఆయా విభాగాలు, సంస్థల అధికారులు సి.మల్లేష్, వి.సురేష్‌బాబు, ఎస్.సురేష్, ఎన్.సుమతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎన్‌టిపిసి ఇడి

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగరపాలక ఒకటో డివిజన్ ఎన్‌టిపిసి పికె రామయ్యకాలనీలోని ప్రభుత్వ పాఠశాలను ఎన్‌టిపిసి రామగుండంతెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత శనివారం సాయంత్రం సందర్శించారు. ఎన్‌టిపిసి సీఎస్సార్ నిధులు రూ.20 లక్షలతో పాఠశాలలో నిర్మించిన భోజనశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు భోజనాలు చేసేందుకు అవసరమైన కుర్చీలు, ధ్రీలు ఆట వస్తువులు అందజేస్తామని, పాఠశాల భవనానికి రంగులు వేసి అందంగా తీర్చిదిద్దుతామని ఈడీ చెప్పినట్లు ఒకటో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈడీతోపాటు ఏజీఎం(హెచ్ఆర్) బిజొయ్‌కుమార్ సిక్దర్, అధికారులను మల్లేష్ అభినందించారు. త్వరలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ చేతుల మీదుగా భోజనశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసి అధికారులు ఎల్ఆర్ఎస్ రెడ్డి, ఆశిష్ వాంకిడే, కార్తీక్, కాంగ్రెస్ నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## 15న స్పెషల్ లోక్ అదాలత్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని , రాజీ చేసుకోవాలనుకునే వారు దీనిని వినియోగించుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. రంగంపల్లి లోని జిల్లా కోర్టులో స్పెషల్‌లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ,సివిల్ కేసులకు లోక అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు.ఇంటి గోడవలు, భూమి తగాదాలు యాక్సిడెంట్ , భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు కరీంనగర్‌లో ఐఎంఎ 9వ రాష్ట్ర వైద్య సదస్సు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర 9వ వార్షిక సదస్సు ఆదివారం నగరంలోని వి కన్వెన్షన్‌లో నిర్వహిస్తు న్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డా.పి.కిషన్, ఆర్గనై జింగ్ సెక్రటరీ పోలాస రాంకిరణ్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఈ సద స్సులో ఉంటుందని వారు తెలిపారు. కరీంనగర్ ఐఎంఏ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాజీ రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంసుం దర్, బిఎన్ రావు, విజేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ సదస్సులో అధునాతన వైద్యవిధానాలపై నిపుణులు చర్చిస్తారని, ఐఎంఏ చేపట్టనున్న కార్యక్రమాలపై సుధీ ర్ఘంగా చర్చిస్తామన్నారు. సమకాలీన ప్రపంచంలో వైద్యుల సమస్యలు పరిష్కార మార్గాలు, అకాడమి క్స్‌లో కొత్త విషయాలు క్రోడీకరించి జగరబోయే అభి వృద్ధికి, స్పెషాలిటీ విభాగానికి చెందిన వైద్యుల చర్చలు ఈ సదస్సులో ఉంటాయని వారు పేర్కొన్నారు. ఐఎంఏ ద్వారా సమాజానికి ఏ విధంగా సేవ చేయాలి? రోగులకు ఉత్తమమైన సేవలు ఎలా అందిం చాలి? అనే విషయాలను చర్చిస్తామని తెలిపారు. కరీం నగర్ ఐఎంఏ జాతీయస్థాయిలో ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు, ఉత్తమ బ్రాంచ్ అవార్డు ,ఉత్తమ మెంబర్‌షిప్ ప్రమోషన్ అవార్డు పొందిందని, జాతీయస్థాయిలో పేరొందిన కరీంనగర్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డా.పి.కిషన్ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం జిల్లాకు గర్వకారణమన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి, రాష్ట్ర అధ్యక్షుడు డా.ద్వారకానాథ్ రెడ్డి, రాష్ట్ర ఐటి శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్యే గంగుల కమలా కర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డితో పాటు తెలంగాణలోని 33 జిల్లాకు చెందిన ఐఎంఏ ప్రతిని ధులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షురాలు ఆకుల శైలజ, కార్యదర్శి డా.ఎన్.మహేష్, కోశాధికారి నీలిమ, డా.సిహెచ్ విజ యకుమార్, డా.వసంత్‌రావు తదితరులున్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని వంకాయగూడెం గ్రామంలోని అయ్యప్ప కాలనీలోని శ్రీఅభయాంజనేయ స్వామి సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం ఏకవింశత్ వార్షిక అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమ మహోత్సవం ఆలయ అర్చకులు సుమన్ శాస్త్రి,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కీర్తిశేషులు పట్టాబి రాములు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభ వంగా కొనసాగింది.21వ మహోత్సవ మహాపడి పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు రకాల పూలతో స్వామివారికి అలం కరించి అభిషేకాలు నిర్వహించి మెట్ల పూజ చేశారు.అయ్యప్ప స్వామి నామస్మరణలు,కీర్తనలతో ఆలయం మార్మోగింది.మాలా దారులు,భక్తులు పాటలతో నృత్యాలు చేస్తు పరవశించిపో యారు.ఈ కార్యక్రమంలో భక్తులు స్వాములు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన నాగుల లక్ష్మి గట్టయ్య కుమారుడు రాజేంద్రప్రసాద్ వివాహ మహోత్సవం ఆహ్వానం మేరకు ఓడేడు గ్రామ శాఖ అధ్య క్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్ మంచిర్యాల్ జిల్లా పివిఆర్ గార్డెన్ శ్రీరాంపూర్ శనివారం జరిగిన వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతుల కన్నీటి వ్యధను పట్టించుకోండి

**ప్రజాపక్షం/చొప్పదండి:** మొంథా తుఫానుతో పంట నష్టం జరిగి రైతులు కన్నీరు పెడుతుంటే కాంగ్రెస్ సర్కారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్య క్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. తుఫాను, అకాల వర్షాలతో చొప్పదండి మండలంలో నష్టపోయిన రైతాం గాన్ని ఆదుకోవాలని శనివారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి ఎమ్మా ర్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపానుతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట చేతికొచ్చే సమయానికి వేల మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో పంట నీటముని గితే, మరికొన్ని ప్రాంతాల్లో పంటలు కొట్టుకుపోయాయని తెలిపారు. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, వరి పంట ఎకరానికి పెట్టుబడికయ్యే ఖర్చు రూ.40 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాసంగి పంటకు బోనస్ ఇస్తామని



రైతులను మోసం చేసిందన్నారు. గత ఆగస్టు, సెప్టెంబర్‌తో పాటు అంతకుముందు ఏప్రిల్,మే నెలలో కురిసిన వర్షా లకు వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగితే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ.పదివేల పరిహారం ఇంత వరకు బాధిత రైతులకు అందించిన దాఖలాలే లేవన్నారు. అకాల వర్షానికి తడిసిపోయిన పంట ఏ పరిస్థితుల్లో ఉన్నా కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. తాలు, తేమ, తరుగు పేరిట రైతాంగాన్ని వేధించకుండా పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలన్నారు. జిల్లా ప్రధాన కార్య దర్శి బత్తుల లక్ష్మి నారాయణ,తాళ్లపల్లి రవి, గాండ్ల వేణు, అఖిల్, సురేష్, బొడిగె ఆదిత్య, దూస రాజు, అఖిల్, శ్రీను, శ్రీకాంత్, ఆకాష్ తదితరులున్నారు.

## గోదారమ్మకు భక్తుల కార్తీక దీపదానం

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోయల్‌వాడ పుష్కరఘాట్ వద్ద గోదావరి తీరంలో కార్తీక మాసం పురస్కరించుకొని స్థానిక పూజారులు పెండ్యాల విమలమ్మ, సత్య నారాయణశర్మల ఆధ్వర్యంలో భక్తులు కార్తీక దీపదానం, పూజ కార్యక్రమాలను శనివారం రాత్రి నిర్వహించారు. నది ఒడ్డున ఉన్న శివాలయంలో భక్తులు దీపాలు వెలిగించారు. బిల్వ పత్రాలు, మంగళహారతులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. గోదా వరినదిలో కార్తీక దీపాలను విడిచి పెట్టారు. గోదారమ్మకు సుగంధ ద్రవ్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకుడు మాడ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ రహదారి బాగు!

**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం మోడల్ స్కూల్ రహదారిని నగరపాలక అధి కారులు బాగు చేశారు. లింగాపూర్ సమీపం లోని పాఠశాల నుంచి ఎన్‌టిపిసి వరకు రహ దారికి ఇరువైపుల చెట్ల పొదలు పెరగడంతో విద్యార్థులు, వాహనాల రాకపోకలకు ఇబ్బం దులు ఎదురయ్యాయి.

ఈ విషయాన్ని విద్యార్థులు తెలియజేయ డంతో స్థానిక ఒకటో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ నగరపాలక ఇన్ ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ దృష్టికి తీసుకెళ్లి చెట్ల పొదల తొలగింపు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దృష్టికి తీసు కెళ్లి మోడల్ స్కూల్ వద్ద అసంపూర్తిగా ఉన్న రహదారి పనులను ఇటీవల పూర్తి చేయించి నట్లు తెలిపారు.

## ఆర్‌జి-1లో 90 శాతం బొగ్గు ఉత్పత్తి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** సింగరేణి ఆర్‌జి1 ఏరియా పరిధిలో అక్టోబర్ మాసంలో 90 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆర్‌జి1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. 31వ తేది నాటికి 3,96,400 టన్నుల లక్ష్యానికి గాను 3,56,627 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఉద్యోగులు, అధికారులు కలిసికట్టుగా రక్షణతో పని చేసి 90 శాతం ఉత్పత్తి సాధించడం పట్ల వారిని అభినందించినట్లు జీఎం తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది వార్షిక లక్ష్యంలో భాగంగా గత నెల 31 నాటికి 91 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. 25,01,300 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికిగాను 22,75,247 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఇదేవిధంగా నిర్దే శించిన బొగ్గు లక్ష్యాన్ని సాధించి కంపెనీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## గోదావరి మహా హారతి, కరపత్రాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలి వాడ పుష్కరఘాట్, సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రదేశం వద్ద కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గోదావరినది తీరాన ఈనెల 6న సాయంత్రం 6 గంటలకు గోదా వరి మహాహారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్య దర్శి క్యాతం వెంకటరమణ తెలి పారు. లోక కళ్యాణార్థం గత 14 ఏళ్లుగా



ప్రతియేటా కార్తీకమాసంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని 20 గ్రామాల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గోదావరి మాత ఆశీ స్సులు పొందాలన్నారు. శనివారం అంతర్గాంలోని రామా లయం వద్ద మహా హారతి కార్యక్రమం కరపత్రాలను ఆవి ష్కరించారు. ముందుగా పూజారి నేరేడుగొమ్ము నరసింహా చారి శ్రీరామచంద్రమూర్తికి పూజలు నిర్వహించారు. గోదా వరి హారతి ఉత్సవ సమితి నాయకులు మాడ ప్రభాకర్‌రెడ్డి, బాలసాని సత్యంగౌడ్, కంద లోకనాథం, తమ్మనవేణి మల్లేశం, మల్లారెడ్డి, అంజిబాబు, ఒల్లం మల్లేషం, రాజేం దర్, మల్లిక్, హరీష్, రాజు, మోహన్‌రావులు తెలిపారు.

## ప్రమాదపు అంచుల్లో పారుపల్లి పెద్ద చెరువు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలోని పెద్ద చెరువుకట్ట చిన్న తూము వద్ద భారీ బుంగ(భారీగుంత) పడడంతో చెరువు తెగిపోయే ప్రమాదం స్థితికి చేరింది. భారీ వర్షాలకు చెరువులోకి పూర్తిస్థాయిలో నీరు వచ్చి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. చెరువు కింద వందల ఎకరాల్లో వరి పంటలు సాగులో ఉన్నాయని, చెరువు కట్ట ఎప్పుడు తెగుతుందోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. సమస్యను నీటిపారుదల శాఖ అధికారులు దృష్టికి తీసుకె ళ్లారు. చెరువుకు రెండు మత్తళ్లు ఉన్నాయి.అధికారులు వెంటనే స్పందించి పెద్ద చెరువు కి మరమ్మతులు చేయించాలని గ్రామ స్తులు,రైతులు కోరుతున్నారు.

## వానరాల దాడిలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కమిషనర్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని జవహర్ నగర్ లో వాన రాల దాడిలో గాయపడిన బాధితుడిని మున్సి పల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరామర్శిం చారు. శుక్రవారం కోతులు ఒకేసారి మూకు మ్మడిగా స్థానికంగా పాల వ్యాపారం నిర్వహి స్తున్న ఎల్లె మల్లేశం పై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి వానరాలు ఒకేసారి మీదకు రావడంతో వాటిని తరిమేందుకు ప్రయత్నిం చగా మూకుమ్మడిగా దాడి చేయడంతో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి శనివారం కమిషనర్ బాధితుడిని పరామర్శించి సంఘ టన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ లో శాశ్వతంగా కోతులను తరలిం చేందుకు ప్రత్యేకంగా వాటిని అదుపులోకి తీసుకునే బృందాలను ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే వానరాల బెడద లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మైదంబండ నూతన గ్రామకమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమల సందీప్ ఆదే శాల మేరకు ముత్తారం మండలం మైదం



బంద గ్రామంలో ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ గ్రామ కమిటీ ఎన్నిక ఇంచార్జి బియ్యని శివ కుమార్ ఆధ్వర్యంలో మైదంబంద యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరి గింది.ఈ సందర్భంగా మైదంబంద యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు బియ్యని రాజేందర్, ఉపా ధ్యక్షులుగా కలవేన కుమార్, ప్రధాన కార్యదర్శిగా గాదం నాగరాజు,కార్యదర్శి కండె శేఖర్,కోశాధికారి పొన్నం హరీష్,అధికారప్రతినిధి కొంక విష్ణు,ప్రచార కమిటీ కన్వీ నర్ పందుల ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగాఎర్రం రవీందర్, పొన్నం సురేష్,బూడిద కుమార్,కండె ఓదెలు,ధార శ్రీరామ్,ఎర్రం మహేందర్, నంది బన్నీ,పందుల మహేందర్, దాసరి ప్రవీణ్,పుట్ట మహేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాట్లా డుతూ పార్టీని భలోపేతం చేయడానికి ఉత్సాహంగా పనిచె య్యాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు.అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలి యచేశారు.ఈ కార్యక్రమంలో మైదంబంద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద శ్రీనివాస్ ,సీనియర్ నాయ కులు రాజబాబు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమ్‌గల్‌లో పర్యటించిన మల్లిఖార్జున్‌రెడ్డి

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** మండలంలోని పురాణీపేట్, బడాభీమ్‌గల్, గోన్‌గొప్పల గ్రామాల్లో మండల అధ్యక్షులు ఆరే రవీందర్, నాయ కులతో కలిసి శనివారం పర్యటించారు. నియోజకవర్గ బీజేపీ ఇన్ చార్జి ఏలేటి మల్లిఖార్జున్‌రెడ్డి అకాల వర్షంతో తీవ్ర నష్టం జరిగిన పంట పొలాలను కొనుగోలు కేంద్రాలను సందర్శించి నష్ట తీవ్రతపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. తహసీల్దార్ షబ్బీర్‌కు ఫోన్‌లో మాట్లాడి రైతుల పరిస్థితిని వివరించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు కొబ్బరి కాయలు కొడుతూ కొనుగోలు కేంద్రాలను సొసైటీ ద్వారా, ఐకెపి ద్వారా ప్రారంభిస్తున్నామని, ఫొటోలకు ఫోజులు ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఏ ఒక్క కొనుగోలు కేంద్రం నుండి ఒక్క గింజ వడ్ల సేకరణ జరగలేదన్నారు. కార్యక్రమాల్లో మహిపాల్, రామకృష్ణ, కిషన్, మహేందర్, గంగాధర్, నర్సయ్య, లక్ష్మణ్‌గౌడ్, ప్రేమ్ చంద్, అశోక్, గంగాధర్, లక్ష్మీ నారాయణ,పాల్గొన్నారు.

# నూతన ఒరవడి ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు.శనివారం ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌తో కలిసి ఆమె ఆస్ట్రోనామీ ల్యాబ్‌ను ప్రారంభించారు.విద్యార్థులకు చదువుతో పాటు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించే లక్ష్యంతో జిల్లాలోని పలు పాఠశాలల్లో ఈ ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ఈ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.మస్కాపూర్ పాఠశాల పరీక్ష ఫలితాలు,ఇతర రంగాలలో ముందుండడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను గమనించి,తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్,అటల్ థింకర్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి,సామాజిక పరిజ్ఞానం పెంపొందించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ పేర్కొన్నారు.

**నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం..**

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు 'అమ్మ ఆదర్శ పాఠశాలల' పథకం కింద అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మస్కాపూర్ పాఠశాలలో గత రెండేళ్లలో అదనపు తరగతి గదుల నిర్మాణం, ఇతర సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి చేశామని ఆయన వివరించారు.మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు,సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ,విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఐఐటి మద్రాస్ వారిచే 10 విభాగాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన 31 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.అలాగే,పీఎం శ్రీ కింద మంజూరైన రూ.50 వేలతో సమకూర్చిన ఆట వస్తువుల కిట్లను పంపిణీ చేశారు.

**వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం..**

ఖానాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో కలెక్టర్ అభిలాష అభినవ్,ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు.కొనుగోలు కేంద్రాలను లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత సమయానికి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలుగకూడదని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ హెచ్చరించారు. ఈ సదర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే వరి ధాన్యం శుభ్రపరిచే యంత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో డీఈవో భోజన్న, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** మొంథా తుఫాన్ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, బిజెపి జిల్లా నేత ఆకుల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుఫాను వల్ల అకాల వర్షాలకు జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట, కేశవపురం, ధర్మారం, రామన్నపల్లె పరిసర గ్రామాల్లో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు నీట మునిగి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు ముప్పై వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బచ్చు శివకుమార్, అప్పం మధు, కైలాసకోటి గణేష్, ఇటుకాల స్వరూప, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, అప్పాల రవీందర్, సుధాకర్, మహేందర్, శరత్, పోచయ్య, తిరుపతి, శంకర్, విజయ్ తదితరులున్నారు.

## జమ్మికుంటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆపరేషన్ సింధూర్, ఇండియన్ ఆర్మీపై చేసిన వ్యాఖ్యలపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. జమ్మికుంటలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశాన్ని, సైనికుల త్యాగాలను, పోరాటాలను కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కించపరిచిన పంథాలోనే సీఎం రేవంత్‌రెడ్డి వెళ్తున్నారన్నారని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో యావత్తు ప్రపంచానికి భారతదేశ శక్తి ఏమిటో తెలిసొచ్చిందని, సీఎం రేవంత్‌రెడ్డికి మాత్రం ఇంకా తెలియకపోవడం దౌర్భాగ్యమన్నారు. ఆపరేషన్ సింధూర్ పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా ఈ ఆపరేషన్ ప్రారంభించి అందులో భారతదేశం విజయం సాధించిందన్నారు. త్రివిధ దళాలదాటికి దాయాది దేశంలో ఉగ్ర మూకల ప్రధాన కార్యాలయాలు, స్థావరాలన్నీ నేలమట్టమయ్యాయని తెలిపారు. ప్రపంచ దేశాలు భారతదేశ త్రివిధ దళాల శక్తిని చూసి నివ్వెరపోయారన్నారు. రేవంత్‌రెడ్డి ఆపరేషన్ సింధూర్‌పై, ఇండియన్ ఆర్మీపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట రెడ్డి, నాయకులు ఆకుల రాజేందర్, సంపత్‌రావు, బైరెడ్డి రమణారెడ్డి, తుర్పాటి రాజు తదితరులున్నారు.

## ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** అకాల వర్షానికి కొత్తపల్లి మండలంలో పంట నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ఏ పరిస్థితిలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి కొత్తపల్లి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం కొత్తపెల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులను ఆదుకోవాలని ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మొంథా తుఫాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిందని, అనేక ప్రాంతాల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని, వడ్ల కుప్పలు వరద తాకిడి కొట్టుకుపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్యునూరి హరీష్‌రావు, సీనియర్ నాయకులు వాసాల రమేష్, జుట్టవేణి రేణు, కడార్ల రతన్‌కుమార్, కోమటిరెడ్డి అంజనీ కుమార్, వేముల అనిల్ కుమార్, హరిప్రసాద్, ఇల్లందుల ఆనంద్, మెరుగు మల్లేశం, చంద్రశేఖర్, సంపత్ చారి తదితరులున్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/గంగాధర:** మొంథా తుఫాను, అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని శనివారం బిజెపి గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గంగాధర తహసీల్దార్ అంబటి రజితకు వినతి పత్రం సమర్పించారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలో మౌలిక వసతులు కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ మండలాధ్యక్షుడు కోల అశోక్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూం నారాయణ,సదాల భాస్కర్, పెంచాల రాములు, రేండ్ల శ్రీనివాస్, వొద్నాల రాజు, ఆకుల మనోహర్, దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్, చిందం ఆంజనేయులు, సుంకరి అనిల్, కొమురయ్య, పృథ్వీ గౌడ్ తదితరులున్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి ధర్నా

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి యాభై వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫానుతో వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

మండలంలోని 18 గ్రామాల రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయారని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి పూర్తిస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త శ్రీనివాస్, తడిగొప్పుల రమేష్, ఎండి షఫీ, అంతం ఎల్లారెడ్డి, ఉప్పు దుర్గయ్య, జోడు సంపత్, చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్, పుట్ట శ్రీధర్, రేణుకుంట్ల కుమార్, కొత్తూరి రవీందర్,మర్రి చుక్కాల్ రెడ్డి, చిట్ల తిరుపతి, శ్రీధర్, కండె స్వామిదాస్, బుచ్చిరెడ్డి, మొత్కూరి మహేష్, రావుల అశోక్ తదితరులున్నారు.

## ముకరంపురలో అనధికార నాలుగో అంతస్తు సీజ్

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** హైకోర్టు ఆదేశాల మేరకు కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ముకరంపురలోని టి.శంకర్‌కు చెందిన భవనంలోని అనధికార నాలుగో అంతస్తును సీజ్ చేశారు. ఈ చర్యను అసిస్టెంట్ సిటీ ప్లానర్లు శ్రీధర్ ప్రసాద్, వేణు, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు రాజ్‌కుమార్, సంధ్య, టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీయర్లు నదియా ఇప్రత్, సయ్యద్ ఖాదర్ అహ్మద్ పర్యవేక్షణలో చేపట్టారు. సైట్‌ను పరిశీలించిన అనంతరం కోర్టు ఆదేశాల ప్రకారం మున్సిపల్ కార్పోరేషన్ తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంది.

## 3 నుంచి డిగ్రీ, పిజి కళాశాలల నిరవధిక బంద్

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధుల విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కళాశాలల పట్ల భిన్న వైఖరిని అవలంభిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 3 నుంచి ఉన్నత విద్యాసంస్థలన్నీ నిరవధిక బంద్‌కు నిర్ణయించినట్లు యాజమాన్యాలు తెలిపారు. అందులో భాగంగా శాతవాహన యూనివర్సిటీలోనూ అన్ని డిగ్రీ, పిజి కళాశాలలు సోమవారం నుంచి బంద్ చేయడానికి పూనుకున్నట్లు 'సుప్మా' ఆధ్వర్యంలో శనివారం శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, విసి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డా.హరికాంత్‌లకు వినతి పత్రం సమర్పించారు.

## చినుకు పడితే రోడ్లన్నీ చెరువులమయం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా రోడ్లు, రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి సమీపంలోని రోడ్డంతా చెరువులను తలపిస్తుందని పేర్కొన్నారు. ఇల్లందకుంట నుంచి సిరిసేడు రోడ్డుపై నీరు చేరి బిజెపి శ్రేణులతో కలిసి రోడ్డుపై ధర్నా, రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు. తక్షణమే రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీని నిర్మించి రోడ్డుపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త శ్రీనివాస్, తడిగొప్పుల రమేష్, ఎండి షఫీ, అంతం ఎల్లారెడ్డి తదితరులున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలో గల బంజపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి శివకృష్ణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్‌వాడీ కార్యకర్తతో మాట్లాడుతూ ప్రతీ నిత్యం సమయపాలన పాటించాలని, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా అంగన్‌వాడీకి వచ్చేలా చూడాలన్నారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంలో ఎలాంటి లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీఈడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి భీంరావు, అంగన్‌వాడీ కార్యకర్త అనిత తదితరులు ఉన్నారు.